జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

ఆదివారం | 22 | మార్చి | 2026 ◆ పేజీలు : 7



## రామప్ప దేవాలయంను సందర్శించిన జిల్లా జడ్జి



**వెంకటాపూర్ మార్చి 21 (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంను శనివారం ములుగు జిల్లా జడ్జి సూర్యచంద్రకళ తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ,ఉమా శంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఈఓ ఇమ్మడి భాస్కర్ వారిని శాలువాలతో సత్కరించి స్వామివారి శేషవస్త్రాలను బహుకరించారు.అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు.ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంటాల విజయ్ కుమార్ వివరించారు.అనంతరం రామప్ప చెరువును సందర్శించి

మిగతా 2 లో...



# మోడల్ బస్టాండ్ పనులను పరిశీలించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో రూ. 4.80 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి బస్టాండ్ నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించి,జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులతో ఫోన్ లో మాట్లాడారు.నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా,నిర్దిష్ట గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత ఇంజినీర్లకు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఆధునిక సదుపాయాలతో కూడిన రవాణా సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. నూతన బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం వేచి ఉండే చోట్ల త్రాగునీరు, మరుగుదొడ్లు,పార్కింగ్ సదుపాయాలు వంటి మౌళిక వసతులు సమకూరుస్తామని పేర్కొన్నారు.ములుగు జిల్లా అభివృద్ధిలో భాగంగా ములుగు బస్టాండ్ కీలక పాత్ర పోషిస్తుందని,నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి, ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో - రైతు ఉత్సవాలు పెద్ద సంఖ్య లో రైతులు పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 21 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతు ఉత్సవాల్లో భాగంగా నేడు ఆదివారం ( 22న) సిద్దిపేట జిల్లా నంగనూరు మండలం చెందిన నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శన, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో రైతులు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ శనివారం ఒక ప్రకటన లో కోరారు. ఇప్పటికే మన జనగామ జిల్లా నుండే కాకుండా పలు ఇతర జిల్లాల నుండి నర్మెట్టలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు ఏర్పాటుచేసిన వివిధ ఎగ్జిబిషన్, స్టాల్స్ ను గత మూడు రోజులుగా పలువురు రైతులు సందర్శిస్తున్నరన్నారు. అయితే నేడు ఆదివారం (22న) ముఖ్యమంత్రి సమక్షంలో రైతు భరోసా నిధుల విడుదల కూడా జరుగుతున్న సందర్భంగా మన జిల్లా నుండి కూడా రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని అందుకు సంబందించి

మిగతా 2 లో...

## రోడ్డు ప్రమాదంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు గాయాలు..?

- సిబ్బంది నిర్లక్ష్యంతో బయటకు వెళ్లిన హాస్టల్ విద్యార్థులు
- బైక్ ఆక్సిడెంట్ లో విద్యార్థులకు గాయాలు
- ఆందోళనలో తల్లిదండ్రులు

**దామెర, మార్చి 21 (ప్రజాజ్యోతి):** సోషల్ వెల్ఫేర్ హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం ఇద్దరు విద్యార్థులు తీవ్ర గాయల పాలయ్యారు. తల్లిదండ్రులు హాస్టల్ సిబ్బంది పై నమ్మకంతో స్కూల్ కు పంపిస్తే సిబ్బంది నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల ప్రాణాల మీదకు వచ్చింది. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ శివారులోని ఎస్విఐటి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో కొనసాగుతున్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు సిద్దార్థ్, వికాస్ శనివారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. పెద్దమ్మగడ్డ కు చెందిన పోలేపక సాయి తో కలిసి బైక్ పై వెళుతుండగా ఒగ్లాపూర్ దర్గా సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగినట్టు తెలిసింది. సిబ్బందిని నిర్లక్ష్యంతో విద్యార్థులు బయటకు వెళ్లి.. బైక్ పై ప్రయాణం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అదృష్టవశాత్తు ఈ రోడ్డు ప్రమాదంలో

మిగతా 2 లో...

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
- ప్రజా ప్రతినిధులు బాధ్యతగా పనిచేయాలి
- పేదలకు కొండంత అండగా సీఎం సహాయ నిధి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 21** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ప్రజా ప్రతినిధులు బాధ్యతగా పనిచేయాలని పేదలకు కొండంత అండగా సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణంతో పాటు గణపురం మండల కేంద్రంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు భూపాలపల్లి ప్రాంతానికి చెందిన 63 మంది లబ్ధిదారులకు రూ.17, లక్షల 45,వేల చెక్కులను అందజేశారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. గణపురం మండలానికి చెందిన 58 మంది లబ్ధిదారులకు

మిగతా 2 లో...

## రోడ్డు ప్రమాదంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు గాయాలు..?

(మొదటి పేజీ తరువాయి...)

విద్యార్థుల ప్రాణాలుకు హాని జరుగలేదు. విద్యార్థులు బయటకు ఎందుకు వెళ్లారు.. బైక్ ఎవరిది అనే విషయాలను హాస్టల్స్ సిబ్బంది గొప్యంగా ఉంచుతున్నారు. ప్రమాదానికి గురైన విద్యార్థులను వరంగల్ ఎంజీఎం తరలించి చికిత్స అందిస్తున్నట్టు తెలిసింది. సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో జరుగుతున్న ఎన్నో సంఘటనలను వార్డెన్ ఇతర సిబ్బంది బయటకు తెలియనివ్వటం లేదని గతంలో తల్లిదండ్రులు ఆరోపించారు. సోషల్ ఫీల్డ్ వెల్ఫేర్ హాస్టల్లోకి మీడియం సైతం అనుభవించకపోవడంతో హాస్టల్ లోపల జరుగుతున్న ఎన్నో విషయాలు బయటకు తెలియడం లేదు ప్రిన్సిపల్ ఇతర సిబ్బంది ఎంతో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని పిల్లలు తల్లిదండ్రులు అందరం చెందుతున్నారు శనివారం జరిగిన సంఘటన తో ఉన్నతాధికారులు హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రమాదానికి గురైన విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన జిల్లా జడ్జి





(మొదటి పేజీ తరువాయి...)

పర్యాటక శాఖ వారి బోట్లలో బోటింగ్ చేశారు.వారి వెంట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మధులిక తేజ,ఎస్సై చల్ల రాజు,ఆర్ఐ రమేష్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, శ్రీకాంత్,అరుణ్,కోర్టు, రెవెన్యూ,పోలీస్,పురావస్తు, దేవాదాయ,టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలనలో - రైతు ఉత్సవాలు పెద్ద సంఖ్య లో రైతులు పాల్గొనాలి

(మొదటి పేజీ తరువాయి...)

వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేసారన్నారు. జిల్లా లోని 12 మండలాల నుండి 39 ప్రత్యేక ఆర్టీసీ బస్సులలో రైతులు ఈ కార్యక్రమంలో హాజరు కావడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యయన్నారు. అదేవిధంగా జిల్లాలో గల 1,98,072 మంది రైతులకు తొలి విడతగా ఒక ఎకరం వరకు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆయిల్ పామ్ రైతులు, మహిళా రైతులు, యువ రైతులు మరియు అభ్యుదయ రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

రూ.23 లక్షల ,96,వేల సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. రేగొండ మరియు కొత్తపల్లి గోరి మండలాలకు చెందిన 88 మంది లబ్ధిదారులకు రూ.28, లక్షల 44, వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరంలాంటిదని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు, ముఖ్యంగా అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాల వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఈ నిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని వినియోగించుకోవాలని, ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి ఇళ్లు నిర్మిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ



ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ విడిదీనేని అశోక్, కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉగాది పురస్కారం అందుకున్న గ్యాదంగి తిరుపతి




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 21.** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జి.ఎం.ఆర్ వెంచర్ నందు నివసిస్తున్న విద్యావేత్త క్రీడాకారుడు మరియు ఉత్తమ బిల్డర్, ప్రజా సేవకుడు అయిన గ్యాదంగి తిరుపతి యొక్క సేవలను గుర్తించి గురువారం రోజున జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు జిల్లా ఎస్పీ సంకీర్త్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉగాది పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి నివసిస్తున్న జిఎంఆర్ వెంచర్ కాలనీవాసులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మైనార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 21** గణపురం మండలం కేంద్రంలో రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ముస్లిం మైనార్టీ నాయకులకు శనివారం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి సైదులు పాషా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ మాజీ కోఆప్షన్ సభ్యులు చోటేమియా ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, విడిదినేని అశోక్ బోనాల రాజమౌళి మండల నాయకులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మరింత చేరువలో.."విజయ తెలంగాణ డెయిరీ పాలు"



**సంగెం,మార్చి21(ప్రజాజ్యోతి):** విజయ తెలంగాణ డెయిరీ పాలను వినియోగదారులకు మరింత చేరువచేసే చర్యలో భాగంగా శనివారం రోజున వరంగల్ ములుగు రోడ్డులోని విజయ డైయిరీ కార్యాలయంలో స్టాండర్డ్ పాలు(SM)4.5% ఫ్యాట్ 8.5% SNF)ను కొత్తగా ప్రారంభించడం జరిగింది.అదేవిధంగా అన్ని రకాల పాలు,పెరుగు ప్యాకెట్లపై నిర్దిష్టమైన ధర,బ్యాచ్ సంఖ్యలను లేజర్ ప్రింటింగ్ విధానంలో ముద్రించడం కూడా ప్రారంభించబడింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాడి రైతుల అసోసియేషన్ అధ్యక్షులు ఇరుకు దేవేందర్ రావు,పాల ఉత్పత్తిదారుల అధ్యక్షులు నరేందర్ గోపాల్ ఇతర గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.అలాగే డెయిరీ అధికారులలో ఉపసంచాలకులు వరంగల్ పాల పరిధి డాక్టర్ కె.శ్రవణ్ కుమార్,మేనేజర్ దశ్రు నాయక్,జూనియర్ మేనేజర్ పి.అశోక్ కుమార్,అకౌంట్స్ సూపరింటెండెంట్ భవాని, సేల్స్ మేనేజర్ డి.రజిత,ప్లాంట్ ఆపరేటర్ ఎస్.మణి,ల్యాబ్ అసిస్టెంట్ బి.రాణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..ఈ కొత్త విధానం ప్రారంభంతో వినియోగదారులకు మరింత నాణ్యమైన పాలు మరియు పాల ఉత్పత్తులు అందించడంతో పాటు,ఉత్పత్తులపై స్పష్టమైన వివరాలు అందుబాటులో ఉండటం వల్ల పారదర్శకత విశ్వసనీయత పెరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ఈ చర్యల ద్వారా పాడి రైతులకు మరింత ప్రోత్సాహం లభించి,వారి ఆదాయం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.పాల రవాణా టెండర్ ప్రకటన అలాగే అన్ని పాల శీతలీకరణ కేంద్రాల పరిధిలో పాల రవాణా రూట్లకు టెండర్లు ఆహ్వానించబడినట్లు తెలిపారు.టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఆసక్తి గల వారు ఉపసంచాలకులు,వరంగల్ పాల పరిధి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఉపసంచాలకులు తెలిపారు.

## అవార్డు గ్రహీత నర్సయ్యకు సన్మానం



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 21** బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ బాపూజీ జాతీయ అవార్డు అందుకున్న చెల్పూర్ గ్రామానికి చెందిన శ్రీ గణేష్ హోటల్ నిర్వాహకులు దుంప నర్సయ్యకు శనివారం గ్రామానికి చెందిన నాయకులు స్వీట్లు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. సేవారంగంలో ముందుండే నర్సయ్య భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొరంచపల్లి సర్పంచ్ నరేడ్ల తిరుపతి రెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న,నాయకులు లక్కం రాములు, సూర బాబురావు, సామల సుధాకర్,కూరపాటి బిక్షపతి పాల్గొన్నారు.

# ప్రపంచ అటవీ దినోత్సవం ఘనంగా నిర్వహణ

- పర్యావరణ సంరక్షణపై కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపు

**హనుమకొండ: మార్చి 21 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ, హనుమకొండ జిల్లా, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని కాకతీయ జూలాజికల్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం భాగంగా జిల్లా అటవీ శాఖాధికారి బి. లావణ్య, ఫారెస్ట్ కాంప్లెక్స్, సుబేదారినుంచి కాకతీయ జూలాజికల్ పార్క్ వరకు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పర్యావరణ పరిరక్షణపై ప్రాధాన్యతను వివరించారు. అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దాని కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మట్టి పాత్రల్లో నీరు, ఆహారం ఉంచడం ద్వారా పక్షులు, జీవజాలానికి సహాయపడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ బి. మయూరి, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యులు ఇందారం నాగేశ్వర్ రావు, చెలుపూరి శ్యామ్ సుందర్, పిట్టల రవి బాబు, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిప్పని రాధిక, జిల్లా అటవీ శాఖ సిబ్బంది, జూ పార్క్ సెక్షన్ ఆఫీసర్లు సురిదాస్, శివ కుమార్, బీట్ ఆఫీసర్లు శారద, శ్వేత, సురేష్ పాల్గొన్నారు.






# లక్ష మల్లె పూలతో భద్రకాళీ అమ్మ వారికి విశేష అర్చన





**హనుమకొండ మార్చి 21(ప్రజా జ్యోతి)** చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుగుతున్న వసంత నవరాత్ర మహోత్సవాలు మూడవ రోజుకు చేరుకున్నాయి. మూడవ రోజు (శనివారం) సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం నిర్వహించిన అనంతరం కల్పోక్త ప్రకారం విశేష జపహోమ, అర్చనాభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష మల్లె పూలతో ప్రత్యేక అర్చన జరిపి నివేదనలు సమర్పించారు. తరువాత భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని వరంగల్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది భాస్కరవజ్ఝల పురుషోత్తం–భవానీ దంపతులు నిర్వహించారు. సెలవుదినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ప్రసాదాలు, మంచినీటి సౌకర్యం, క్యూలైన్ ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలను ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణకుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, గాండ్ల స్రవంతి, బింగి సతీష్ తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామల సునీత సమన్వయం చేశారు.

# కామారం శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఇద్దరు అరెస్ట్, నలుగురు పరారు



**ఆత్మకూరు, మార్చి 21 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం కామారం గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరిని అరెస్ట్ చేశారు. కామారం గ్రామ శివార్లలోని వ్యవసాయ పొలాల్లో పేకాట నిర్వహిస్తున్న విశ్వసనీయ సమాచారం తో ఈ దాడి చేసినట్లు సీఐ సంతోష్ తెలిపారు. ఈ దాడిలో బొట్ల సిరేందర్ (చిన్నకోడపాక), గొట్టిముకుల సందీప్ (గూడెప్పాడు) గ్రామానికి చెందినవారని పోలీసులు పేర్కొన్నారు. పోలీసులను గమనించిన నలుగురు అక్కడి నుండి పరారయ్యారని తెలిపారు. పరారైన వారిలో తక్కల్లపెల్లి చిరంజీవి (కామారం), బూర చిరంజీవి (తిరుమలగిరి), బలబద్ర చిరంజీవి (గూడెప్పాడ్), ఉప్పుల రాజు (ఆత్మకూరు)గా గుర్తించారు. మొత్తం ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సంతోష్ తెలిపారు.

# ఈద్గాలను సందర్శించి పోలీస్ కమిషనర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 21, (ప్రజా జ్యోతి):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం హన్మకొండ లోని బొక్కల గడ్డ, పోతన నగర్ ఈద్గాలను ను సందర్శించి రంజాన్ ప్రార్ధనలను సజావుగా జరిగేందుకు పోలీస్ అధికారుల చేపట్టిన భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ స్థానిక ఏ.ఎస్పీ శుభం, ఏసీపీ నర్సింహా రావు, ఇతర పోలీస్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

# వేయి స్తంభాల దేవాలయంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు

- మూడవ రోజు విశ్వక్సేన పూజ ఘనంగా



**హనుమకొండ మార్చి 21(ప్రజా జ్యోతి)** హనుమకొండలోని చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో జరుగుతున్న శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు మూడవ రోజు శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విశ్వక్సేన పూజను వైభవంగా నిర్వహించారు. సాక్షాత్తు నారాయణ స్వరూపుడైన సూర్యవంశీకుడైన శ్రీ రామచంద్ర స్వామి వారికి, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి లక్ష్మీ స్వరూపిణి సీతాదేవి వారికి విష్ణు సూక్త మూలమంత్రాలతో నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని జానకీవల్లభుడిగా అలంకరించి ఉపచార పూజలు చేశారు. శ్రీరామ సహస్రనామావళితో అర్చన కార్యక్రమాలు నిర్వహించి, నీరాజన, మంత్రపుష్పములు సమర్పించారు. మహాపురుషస్య మంత్రంతో వింజామర సేవ నిర్వహించారు. యాగశాలలో నవగ్రహ, శ్రీ సూక్త, పురుష సూక్త, హయగ్రీవ మూలమంత్రాలతో సుదర్శన హోమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పురోహితులు శ్రీరాముని మహిమను వివరిస్తూ, “తండ్రి మాట కోసం రాజ్యాన్ని త్యజించిన ధర్మపరుడు శ్రీరాముడు” అని పేర్కొన్నారు. సత్యధర్మాల సమన్వయంతో జీవించిన శ్రీరాముడు సనాతన ధర్మానికి ప్రతీక అని వివరించారు. ఈ పూజా కార్యక్రమాలలో వెలమ సంఘం జిల్లా నాయకులు గుజ్జా సంపత్ రావు, హైకోర్టు రిజిస్ట్రార్ ఓం శ్రీ విద్యా భారతి, ఆలయ కార్యనిర్వాహణాధికారి డి. అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, ఆలయ సిబ్బంది మధుకర్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

**ధర్మసాగర్, మార్చి 21 (ప్రజాజ్యోతి)** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించిన అనంతరం ఈద్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఉదయం ఈద్ నమాజ్ అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. గ్రామంలో సౌభ్రాతృత్వ వాతావరణం నెలకొంది. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు జకాత్ పంపిణీ చేయడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. రంజాన్ పండుగ ప్రేమ, కరుణ, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఊరుగొండ ఈద్గా ఈదుల్ ఫితర్ లో మెదక్ డిప్యూటీ కలెక్టర్ అహ్మద్ ప్రార్ధనలు



**దామెర, మార్చి 21 (ప్రజాజ్యోతి):** పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దామెర మండలంలోని ఊరుగొండ గ్రామంలో రంజాన్ సందర్భంగా ఈదుల్ ఫితర్ ప్రార్ధన లో గ్రామ ముస్లిం సోదరులతో కలిసి నమాజులో ఊరుగొండ గ్రామ ముద్దుబిడ్డ మెదక్ డిప్యూటీ కలెక్టర్ అహ్మద్ పాల్గొన్నారు. వారితో పాటు ప్రత్యేక ప్రార్ధనల్లో దామెర మాజీ వైస్ ఎంపిపి జాకిర్ అలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తాజుద్దీన్, అజం ఖాన్, సాబీర్ అలి, చోటే, ఖాలీడ్, కరీం, అఖీల్, రషీద్, ముజీబ్, జహంగీర్, అంజద్, మాధార్, షరీఫ్, ఘని అజెం, వాజీద్, గౌస్, జహీర్ తదితరులు .

# రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఏరుకొండ రవీందర్ గౌడ్



**ఆత్మకూరు, మార్చి 21 (ప్రజా జ్యోతి):** పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ వర్ధాల నియోజకవర్గ అధ్యక్షుడు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ నెల ఉపవాసం, ప్రార్ధనలు, దానం వంటి సద్గుణాలను మనకు గుర్తుచేస్తుందని అన్నా రు. సమాజంలో సోదరభావం, శాంతి, ఐక్యత పెంపొందించే గొప్ప పండుగగా రంజాన్ నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో కలిసి ఉండాలని, దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ రంజాన్ పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వ ర్యం నింపాలని ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

## ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నరు : జిఎస్ఆర్



**శాయంపేట మార్చి 21 ప్రజా జ్యోతి:** మండలంలోని రైతు వేదికలో భూపాల పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శనివారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద లైన ప్రజలు చికిత్స చేసుకోలేని స్థితిలో ఉన్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ ఆ చికిత్సకు అవసరమయ్యే నిధులను విడుదల చేస్తుందని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 28 సార్లు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ బడ్జెట్లో కొత్త పెన్షన్లుకు 2 లక్షల మంది లబ్ధిదారులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. ఉచిత విద్యుత్ మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించామని అన్నారు. కుటుంబ పెద్దదిక్కు మరణిస్తే వారికి ఐదు లక్షల రూపాయల ఇందిరమ్మ జీవిత భీమ పథకానికి నిధులను ఈ బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ తీసుకున్న ఉద్యోగులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు కొత్త పింఛన్లను మంజూరు చేసే దిశగా ఈ బడ్జెట్ లో నిధులను కేటాయించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఐదు గ్యారంటీలను అమలు చేశామని మిగతా వాటిని దశలవారీగా హార్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అమలు చేయడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కొత్తగా ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింప చేస్తున్నామని వెల్లడించారు. ఇది దేశంలోనే చారిత్రాత్మకమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ రవీందర్, నాయకులు అబ్బు ప్రకాష్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, చల్ల చక్రపాణి, మలసాని తిరుపతిరావు,దుబాసి కృష్ణమూర్తి, వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిషేధిత పాన్, గుట్కా,సిగరేట్లు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఎస్ ఐ సాయిబాబు




**వర్ధన్నపేట మార్చి 21, ప్రజా జ్యోతి** వర్ధన్నపేట మండల పరిధిలోని కిరాణా దుకాణాలు, పాన్ డబ్బాలలో ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఎస్ఐ ఎన్. సాయిబాబు హెచ్చరించారు.ప్రత్యేకంగా పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాలలో గుట్కా, అంబర్, సిగరెట్లు వంటి నిషేధిత పదార్థాలు విక్రయిస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.అలాగే, ఎవరైనా స్కూల్స్ లేదా కాలేజీల సమీపంలో ఈ విధమైన నిషేధిత వస్తువులు అమ్ముతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు పాటి స్తూ నిషేధిత ఉత్పత్తుల విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు.

## ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి మర్చి 21** నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గణపురం ఎస్ఐ బొరగల అశోక్ ను శనివారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ధర్మారావుపేట సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్ ఉప సర్పంచ్ గండు శ్రీనివాస్ వార్డు సభ్యులు బేతి సుజాత రవీందర్ రెడ్డి మాడ శంకరయ్య ములేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు జిలపరపు సాయిలు దూడపాక దుర్గయ్యలు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.



# వర్ధన్నపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

- మైనార్టీల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం
- ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు





**వర్ధన్నపేట, మార్చి 21 ప్రజా జ్యోతి.** పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద జరిగిన ఈద్–ఉల్–ఫితర్ ప్రత్యేక ప్రార్థనల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణ, దానగుణం, సోదరభావానికి ప్రతీక అని కొనియాడారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి చివరి రోజు పండుగను ఆనందంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈద్గా అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి అవసరమైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. మైనార్టీల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.రంజాన్ కానుకగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మైనార్టీ వర్గానికి కేటాయించిన కొత్త గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, పర్వదినాన ఆ కుటుంబాన్ని కొత్త ఇంటిలోకి పంపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాళ్ అడుగుజాడలు అనుసరణీయం

- భారతీయ ఆలోచనలకు ప్రముఖ స్తంభం పండిట్ దీన్ దయాళ్
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్






**వరంగల్ సిటీ, మార్చి 21(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ గిర్మాజీపేట మండల శాఖ ఆధ్వర్యంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన నవీన్ అధ్యక్షతన శనివారం గుజరాత్ సమాజ్ భవన్లో 'దీన్ దయాళ్ ప్రశిక్షణ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ హాజరై పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆదర్శాలను, సిద్ధాంతాలను చర్చించి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతర అధ్యయనం, సంస్థాగత క్రమశిక్షణ, మరియు సమర్థవంతమైన సమాచార మార్పిడి ఎంత కీలకమో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నిరంతర శ్రమ, సైద్ధాంతిక నిబద్ధతతోనే సంస్థాగత నిర్మాణం మరింత పటిష్టమవుతుందని, బిజెపి యొక్క ప్రధాన సైద్ధాంతిక పునాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం అని అన్నారు. ఇది కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానాలకు భిన్నంగా, మానవుడిని కేంద్రంగా ఉంచుకుని, వ్యక్తిగత మరియు సామాజిక శ్రేయస్సును, ఆధ్యాత్మికతను సమన్వయం చేసే స్వదేశీ ఆర్థిక, రాజకీయ నమూనా వంటి అంశాలపై కార్యకర్తలకు గంట రవికుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, ప్రశిక్షణ అభియాన్ అబ్జర్వర్ కనుకుంట్ల రంజిత్ కుమార్, జిల్లా నాయకులు కూచన క్రాంతి కుమార్, మాదాసు రాజు, మండల అధ్యక్షులు సీతా నాగరాజు, మండల నాయకులు రామిని సుమన్, జెట్లింగ్ శివ, కొత్తకొండ రాజేష్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ లను దొంగిలించిన వారిపై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ సిటీ, మార్చి 21(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలో ఫ్లెక్సీ దొంగతనం మరియు దహనంపై మంత్రి కొండా సురేఖ కి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మెన్ శామంతుల శ్రీనివాస్, 34డివిజన్ అధ్యక్షులు చిట్టీమల్ల శ్రీనివాసరావు సంయుక్తంగా ఫిర్యాదు చేసారు. వివరలలోకి వెళ్తే ఉగాది సందర్భంగా, మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషాశ్రీనివాస్ ఆధ్వర్యంలో అండర్ బ్రిడ్జి దగ్గర, ఇసుక అడ్డా ఎస్ బి ఐ దగ్గర, సీఎం ఫోటో, మంత్రి కొండా సురేఖ మురళీధర్ లతో కూడిన పెద్ద ఫ్లెక్సీ లు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం మంత్రి నగర పర్యటనకు వస్తున్న సందర్భంగా గురువారం అర్ధరాత్రి ఫ్లెక్సీ లు ఎత్తుకుపోయి తగల బెట్టిన దుశ్చర్య పై, గతంలో కూడా చాలా సందర్భాలలో ఫ్లెక్సీలు దొంగతనానికి గురవుతున్నాయని, మిల్స్ కాలనీ పోలీసులకు రాతపూర్వకంగా శుక్రవారం శామంతుల శ్రీనివాస్, చిట్టీమల్ల శ్రీనివాస్ ఫిర్యాదు చేసారు. అదే సమయంలో ఖిలవరంగల్ ఈద్గా లో వున్నా మంత్రి సురేఖ దృష్టి కీ తీసుకెళ్లిన ఫ్లెక్సీ దొంగతనం పై సురేఖ స్థానిక మిల్స్ కాలనీ సి ఐ కీ వెంటనే చర్యలు తీసుకోవాలని నిందితులను వదిలిపెట్టొద్దని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి

**మంగపేట మార్చి 21 ప్రజాజ్యోతి:** మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారిని శనివారం ములుగు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ కోర్టు జడ్జి సూర్య చంద్రకళ తమ బంధువులతో కలిసి దర్శించుకున్నారు. కాగా ఆలయానికి విచ్చేసిన జడ్జి సూర్య చంద్రకళకు కార్యనిర్వహణాధికారి ఆర్.మహేష్, ఆలయ ప్రధాన అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ స్థల పురాణాన్ని వివరించి ఆలయ చరిత్రను తెలియజేశా రు. ఆలయ మండపంలో స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానం జరిపి స్వామి వారి తీర్ద ప్రసాదాలను అందించారు. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాటారం సబ్ డివిజన్ ఎమ్ సి పి ఎఫ్ కమిటీ ఎన్నిక

• అధ్యక్షుడు గా పప్పుల అబ్రాహాము



మహాముత్తారం,మార్చి 21. ప్రజాజ్యోతి

కాటారం రివైవ్ చర్చి నందు మంథని ఎమ్ సి పి ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఐతు దేవిడ్ ఆధ్వర్యంలో శని వారం కాటారం సబ్ డివిజన్ పరిధి లోని ఐదు మండలాల పాస్టర్స్ సమక్షంలో కమిటీ ఏర్పాటు జరిగింది. కాటారం సబ్ డివిజన్ ఎం సి పి ఎఫ్ కమిటీ అధ్యక్షుడుగా పప్పుల అబ్రహాము ఉపాధ్యక్షుడుగా జి.శామ్యూల్ ప్రధాన కార్యదర్శి ఆరముళ్ళ దైవకృపాకర్ కార్యదర్శిగా సి ఎచ్ చందు కోశాధికారి ఏకు సతీష్ కుమార్ సహా కోశాధికారి ఎమ్ పీటర్ గౌరవ సలహాదారులుగా రొడ్డ యోహాను, దయాకర్లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎం సి పి ఎఫ్ మంథని డివిజన్ అధ్యక్షులు ఐతు దేవిడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వారికీ శుభాకాంక్షలు తెలియ చేశారు.మంథని కాటారం సబ్ డివిజన్ లోని చర్చిల అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈసమావేశంలో కాటారం సబ్ డివిజన్ సేవకులు హాజరై ప్రత్యేక కమిటీ ఏర్పాటు కోసం సహకరించిన పాస్టర్లకు ధన్యవాదములు తెలిపారు.ఈకార్యక్రమంలో మంథని మెయిన్ డివిజన్ ఎమ్ సి పి ఎఫ్ కమిటీ ప్రధాన కార్యదర్శి అశోక్ కన్నూరి కోశాధికారి ఆరముల్ల దైవ కృపాకర్ మరియు ఐదు మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు

• ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ





వరంగల్ సిటీ, మార్చి 21(ప్రజాజ్యోతి):పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని ఎల్‌బీ నగర్, మట్టెవాడ (పోతన నగర్), ఖిలా వరంగల్ ఈద్గాల్లో ముస్లిం సోదరులతో శనివారం కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అల్లాహ్ దీవెనలతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ సోదరభావం, దాతృత్వం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించే ఈ పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు, స్థానిక ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# మిన్నంటిన ఈదుల్ ఫితర్ సంబరాలు

• భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరుల సామూహిక ప్రార్థనలు



నెక్కొండ మార్చ్ 21 (ప్రజా జ్యోతి)నెక్కొండ మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలో రంజాన్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ముస్లిం సోదరులు స్థానిక ఈద్గా వద్ద ఈదుల్ ఫితర్ నమాజ్ మరియు ప్రత్యేక సామూహిక ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ పవిత్ర పండుగను పురస్కరించుకొని మసీదు కమిటీ సదర్ షేక్ యాకుబ్ మరియు కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని, వారి కృషి అభినందనీయమని గ్రామ ముస్లిం సోదరులు ఈ సందర్భంగా ప్రశంసించారు. ఎటువంటి అవాంతరాలు కలగకుండా క్రమశిక్షణతో ప్రార్థనలు ముగియడంతో అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# ఉప్పరపల్లిలో సైడ్ డ్రైనేజీ పనుల ప్రారంభం



చెన్నారావుపేట మార్చ్ 21 (ప్రజా జ్యోతి) రానున్న వర్షాకాలంలో గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి.గతంలో వర్షాకాలంలో రోడ్లపై నిలిచిన నీటితో ప్రజలు, వాహనదారులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో అత్యవసరమైన చోట్ల శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి నాణ్యతతో అందుబాటులోకి తెస్తామని వారు స్పష్టం చేశారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలపాక అనితమొగిలి, ఉప సర్పంచ్ మంతుర్తి అన్వేష్, స్థానిక నాయకులు కొల్లూరి మల్లయ్య, కుక్కల మమతసంభారాజు, అనిల్, బిక్షపతి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట మార్చి 21 (ప్రజా జ్యోతి) పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని అమీనాబాద్‌లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు పండుగ వేడుకల్లో పాల్గొన్న ఆయన, ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. రంజాన్ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసి, మంచి మార్గంలో నడవడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. అల్లాహ్ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్ అందని ద్రాక్ష

• ఏఐఎఫ్ డీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్.



చెన్నారావుపేట మార్చి 21 (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేస్తోందని, ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యా సంస్థల సమస్యలను తీర్చడంలో విఫలమైందని ఏఐఎఫ్‌డీఎస్ అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ఏఐఎఫ్‌డీఎస్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యా సంస్థలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లు మరియు యూనివర్సిటీలు మౌలిక సదుపాయాల కొరతతో, సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొత్తం 3,24,234కోట్ల బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించింది కేవలం 26,674కోట్లు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యారంగానికి కేవలం 8.22% నిధులు మాత్రమే కేటాయించారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో (2025–26) 7.6% ఉండగా, ఈ ఏడాది కేవలం 0.6% మాత్రమే పెంచి, విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు తన ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని గొప్పగా హామీ ఇచ్చిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఆ హామీని గాలికి వదిలేసి విద్యార్థులకు, విద్యారంగానికి వెన్నుపోటు పొడిచిందని రమేష్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, విద్యా సంస్థల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

• మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి మార్చి 21 ప్రజా జ్యోతిహిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక రంజాన్ పర్వదినమని మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి అన్నారు. శనివారం రంజాన్ పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకొనిరాయపర్తి ముస్లిం సోదరుల కు పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు.పండుగ సందర్భంగా గ్రామంలోని ముస్లిం వాడ కు చెందిన ముస్లిం సోదరులు అందరు తన ఇంటికి వచ్చిన సందర్భంగా అందరికి అలాయ్ బలాయ్ ఇచ్చి హిందూ ముస్లిం సఖ్యత వర్ధిల్లాలి అని మరియు వారు వారి కుటుంబాలను అల్లా సుఖ శాంతుల తో అష్టైశ్వర్యాలతో దీవించాలని అల్లాను ప్రార్థించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముస్లిం వాడ సదర్ సలీం, యూసుఫ్, రఫీ,ఫెరోజ్ ,అజీమ్, అజీజ్ పాల్గొన్నారు.

# సామాజిక ఐక్యతకు ప్రతీకగా రంజాన్ వేడుకలు

• నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి.



చెన్నారావుపేట మార్చి 21 (ప్రజా జ్యోతి) రంజాన్ పండుగను పురస్కరించుకుని చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో నిర్వహించిన నమాజ్ కార్యక్రమం మత సామరస్యానికి, సామాజిక ఐక్యతకు వేదికగా నిలిచింది.ఈ వేడుకల్లో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్ రెడ్డి తమ పోలీసు సిబ్బందితో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం, వారితో కలిసి వేడుకల్లో పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మొహమ్మద్ రఫీ, సలీం, యాకుబ్ పాషా, సుభాన్, నిజాముద్దీన్, యాసీన్, రియాజ్, సైపుల్లా, రఫీ, సాబీర్, సాధిక్, అజీమ్ తదితరులతో పాటు పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్

## జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీలలో ద్వితీయ బహుమతి సాధించిన బి.జాహ్నవి




**సంగెం,మార్చి21(ప్రజాజ్యోతి):**ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున హన్మకొండ జూలజికల్ పార్కులో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటిల్లో సంగెం మండల కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్ విద్యార్థిని బి.జాహ్నవి ద్వితీయ బహుమతి సాధించింది.ఏడవ తరగతి చదువుతున్న జాహ్నవి సీనియర్ విభాగంలో డ్రాయింగ్ పోటిల్లో ప్రతిభ కనబరిచిన సందర్భంగా హన్మకొండ కలెక్టర్ చహాట్ బాజ్,అటవీ శాఖ అధికారి లావణ్య చేతుల మీదుగా బహుమతి అందుకుంది.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ ముట్టడి విజయవంతం చేయండి

- **హామీలు అమలు చేయాలి – ప్రజలకు న్యాయం చేయాలి**
- **బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 21.** ఈ నెల 23న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.హామీల అమలులో ఆలస్యం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోందని పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.రైతులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.రైతు భరోసా, మహిళలకు తులం బంగారం, యువతకు స్కూటీలు, ఉద్యోగ అవకాశాలు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్ మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య గారు, చదువు రామచంద్రారెడ్డి , కన్నం యుగదీశ్వర్ పార్లమెంట్ కో–కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు,ప్రధాన కార్యదర్శులు, పెండ్యాల రాజు , తాటికొండ రవి కిరణ్ , జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి ,భూపాలపల్లి జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునేందర్ ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య , వివిధ మండలాల అధ్యక్షులు రాజు గారు, నవీన్ రావు గారు, నాగరాజు , శ్రీనివాస్ గారు, రామకృష్ణ , నాయకులు గోపాల్ గారు, బుచ్చిరెడ్డి , సురేందర్ ఎర్ర రాకేష్ రెడ్డి మరియు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 21 (ప్రజా జ్యోతి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. రంజాన్ పవిత్ర మాసంలోని నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు మండల కేంద్రంలోని ఈద్గా ల వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారుజామున ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు ఆచరించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోటరాజబాబు మాట్లాడుతూ క్రమశిక్షణ దైవచింతన దానగుణానికి ప్రతిగా నిలిచే రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని పవిత్ర దినాన అందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆత్మతోట సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రావు తో పాటు వార్డు సభ్యులు తదితరులు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

- **అమీనాబాద్ మదీనా మసీదులో ఘనంగా రంజాన్ వేడుకలు**
- **ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న**



**చెన్నారావుపేట మార్చి 21 (ప్రజా జ్యోతి)**

చెన్నారావుపేట మండలం అమీనాబాద్‌లోని మదీనా మసీదు రంజాన్ పండుగ సందర్భంగా సోదరభావంతో కళకళలాడింది. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా బాల్నే వెంకన్న మాట్లాడుతూ...రంజాన్ పండుగ త్యాగానికి, దయకు మరియు శాంతికి నిదర్శనం. మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని చాటిచెప్పేలా మనమంతా కలిసి మెలిసి పండుగలను జరుపుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. సమాజంలో మత సామరస్యం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. మసీదు ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకల్లో ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పార్టీ శ్రేణులు స్థానిక ప్రజల రాకతో మసీదు పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సునీత, కడారి సాయిలు, సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, ముర్సు శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్ చీరా అశోక్, మాజీ సొసైటీ డైరెక్టర్ ముస్కు ఐలయ్య, ఎనిమిదో వార్డ్ మెంబర్ సంధ్య,మసీదు అధ్యక్షుడు షేక్ ఇమామ్, ఉపాధ్యక్షుడు షేక్ నబీ, కమిటీ సభ్యులు సయ్యద్ అహ్మద్, సయ్యద్ షేక్ దస్తగిరి, షేక్ అన్వర్, యూసఫ్, అల్లావల్లి, లాలూ, కరీం, యాకూబ్,నూరుల్లా పాషా, పెద్ద కరీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ సంబరాలు

- **భక్తిశ్రద్ధలతో సామూహిక నమాజ్ పఠించిన ముస్లిం సోదరులు**



**ఖానాపురం/మార్చి 21 (ప్రజా జ్యోతి)**ఖానాపురం మండల పరిధిలోని పలు గ్రామాల్లో రంజాన్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. రంజాన్ మాసంలో 30 రోజుల కఠిన ఉపవాస దీక్ష అనంతరం శనివారం ఈద్–ఉల్–ఫితర్ ప్రత్యేక నమాజులు ఆచరించారు. అశోక్ నగర్, ఖానాపురం, బుధరావుపేట ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్ మరియు సామూహిక ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడంతో ఆయా గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ సందర్భంగా బుధరావుపేట సర్పంచ్ రాణి గోవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, గిరగాని నరసయ్య ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, ఖమ్మంపాటి సూర్య ప్రకాష్, కోడి మల్లేష్ గారే రవికుమార్, చెడిపాక చిన్న యాకయ్య, గుండు సాంబయ్య, తరుణ్, అక్రమ్, షరీఫ్, నజీర్, రహీం, జబ్బర్ తదితరులు ఉన్నారు.





## రామానుజాపూర్ లో పర్యటించిన కుంజా సూర్య

- **కాంగ్రెస్ నాయకులకు భరోసానందించి పార్టీ బలోపేతానికి కృషి**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామంలో ఇటీవల పాము కాటుకు గురై,ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మందోట.నరేష్ ను మంత్రి సీతక్క తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య శనివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకుడు పసునూరి రవి కుమార్తె వివాహం ఇటీవల జరుగగా వారి కూతురు అల్లుడిని కలిసి ఇద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి,ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల.భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు కట్టెకోళ్ల వెంకటేష్ యాదవ్, రామానుజాపూర్ గ్రామ సర్పంచ్ పెండెల అశోక్,ఉప సర్పంచ్ రాగుల రవిందర్, మాజీ ఎంపిపి బుర్ర సమ్మయ్య,ములుగు యూత్ ఉపాధ్యక్షుడు కాసర్ల రాజు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు,యూత్ నాయకులు కన్నెబోయిన తిరుపతి(మొండన్న), మేకల రాజేష్,నాంపల్లి సుమన్, పైడిమల్ల సందీప్,మాజీ ప్రజా ప్రతినిధులు,సర్పంచులు,ఉప సర్పంచులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన






- **క్షేత్ర ప్రదర్శనలకు తరలిన రైతులు**

**నల్లబెల్లి, మార్చి 21( ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం క్షేత్రస్థాయి పర్యటనలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ సాగు క్షేత్రం, గింజల నుంచి ఇంధనాన్ని తయారు చేసే కర్మాగారం, 150 రకాల ప్రదర్శన స్టాల్స్ సందర్శన కార్యక్రమం శనివారం ఉత్సాహంగా ప్రారంభమైంది.నర్మెట్టలోని సాగు క్షేత్రాలను సందర్శించడం ద్వారా ఆయిల్ పామ్ పంటతో కలిగే ఆర్థిక స్వాలంబన, సాగులో శ్రమను తగ్గించుకునే పద్ధతులపై రైతులకు అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. కేవలం పంట సాగునే కాకుండా, పామాయిల్ గింజల నుండి ఇంధనం తీసే ప్రక్రియను రైతులు ప్రత్యక్షంగా వీక్షించారు.ఈ నెల 20, 21, 22 తేదీల్లో మండలం నుండి ప్రభుత్వం ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పించింది. శనివారం నాడు మండల కేంద్రంతో పాటు కొండాయలపల్లి, శనిగరం, ముచ్చింపుల, రేలకుంట, నందిగామ, మేడపల్లి, రామతీర్థం గ్రామాల నుంచి సుమారు 50 మంది రైతులు ఈ క్షేత్ర ప్రదర్శనకు బయలుదేరి వెళ్లారు. వీరి వెంట వ్యవసాయ విస్తరణాధికారి ఏఈఓ మహేందర్, పీఏసీఎస్ ఇన్చార్జి సీఈవో ఎల్లన్న తదితరులు ఉన్నారు.ఈరోజు ఆదివారం నిర్వహించే ప్రదర్శన కోసం ప్రత్యేకంగా ఐదు బస్సులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.<నల్లబెల్లి, నారక్కపేట, మేడపల్లి, గోవిందపూర్, ముచ్చింపుల.ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించి, సుమారు 250 మంది రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రజిత బన్న కోరారు.

## ఘనంగా క్రీ.శే.తీగల రవీందర్ గౌడ్ వర్ధంతి వేడుకలు..

- **-రవీందర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళీర్పించిన అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**సంగెం,మార్చి21(ప్రజాజ్యోతి ):** దివంగత నాయకుడు తీగల రవీందర్ గౌడ్ వర్ధంతి వేడుకలు ఆయన అభిమానులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు సంగెం గీసుగొండ మండలాల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మెట్టుపల్లి ఏలీయా,మాజీ సర్పంచ్ గుండేటి ఎల్లయ్య,రాజకీయ అనుచరుల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయన చేసిన సామాజిక సేవలను,నియోజకవర్గ అభివృద్ధికి ఆయన పడిన శ్రమను కొనియాడారు.అనంతరం రవీందర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసి,ఘనంగా నివాళులర్పించారు.ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ నాయకులు భావోద్వేగానికి లోనయ్యారు."జై రవీందర్ గౌడ్" అనే నినాదాలతో సంగెం మండలం కేంద్రం మార్మోగింది.ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.."రవీందర్ గౌడ్ కేవలం ఒక నాయకుడే కాదు,వేలాది మందికి ఆదర్శప్రాయులని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,రవీందర్ గౌడ్ అభిమానులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆయనకు అశ్రునివాళి అర్పించారు

# అక్రమ మట్టి రవాణా ఆగాలి..అభివృద్ధి సాగాలి..!

- **-నిజాయితీ గల అధికారి నిఘాలో ఉంటే..అక్రమార్కుల ఆటలు సాగవు అనడానికి సంగెం ఎస్సై వంశీకృష్ణ యే నిదర్శనం..**



**సంగెం,మార్చి21(ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ భూములు కేనాల్ గట్ల నుండి మట్టిని తరలించాలంటే సంబంధిత శాఖల నుండి ఖచ్చితంగా అనుమతులు ఉండాలని,నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.శనివారం రోజున మండలంలోని షాపూర్ పరిధిలో ఉన్న కెనాల్ నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో ఎస్సై వంశీకృష్ణ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు.వివరాలలోకి వెళ్ళితే...శనివారం రోజున ఉదయం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో షాపూర్ శివారులలో అక్రమంగా ఎస్ఆర్ఎస్పీ కెనాల్ కీ మట్టి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ వంశీకృష్ణ కానిస్టేబుళ్లు శంకర్ కిషోర్ వెళ్లగా అక్కడ తీగరాజుపల్లి గ్రామానికి చెందిన విజేందర్ అలీయాస్ చింటూ ఒక జెసిబి ఒక టిప్పర్ తో మట్టితోడ్డానికి సిద్ధంగా ఉన్నాడు.వెంటనే పోలీసులు అతనిని అనుమతి పత్రాలు అడగగా ఎటువంటి అనుమతి పత్రాలు లేవని విజేందర్ చెప్పడంతో డ్రైవర్ ఓనర్ చింటూను అరెస్టు చేసి,జెసిబి టిప్పర్లను పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ..అనుమతులు లేకుండా మట్టి తవ్వితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జేసీబీలతో మట్టిని మాయం చేస్తే పోలీస్ లాఠీలతో చట్టం తన పని తాను చేస్తుందని జేసిబి ఓనర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు

## సమాజంలో మీడియా పాత్ర కీలకమైనది : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

- **క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ**



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 21 ( ప్రజాజ్యోతి ) :** నేటి సమాజంలో పత్రికల పాత్ర ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందని బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం జనగామ పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో 'క్యాపిటల్ ఇన్ఫర్మేషన్' ఇంగ్లీష్ దినపత్రిక క్యాలెండరును తెలుగు సంవత్సరాది 'పరాభవ' నామ ఉగాది సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ ప్రతినిధులు కొలుపుల రవి, భూస రమేష్ ల నేతృత్వంలో క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ ఇంగ్లీష్ దిన పత్రిక గత 26 సంవత్సరాలుగా చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. జర్నలిస్టుల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడు తన సహకారం అందిస్తానని,క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ పత్రిక మరింత కాలం ఇలాగే ప్రజల పక్షాన సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలు, స్థానిక జర్నలిస్టు యూనియన్ నాయకులు కొత్తపెల్లి కిరణ్, సురిగల బిక్షపతి,వినయ్, ఉపేందర్, రేవంత్, ఆనంద్, శ్రీకాంత్రెడ్డి, గణేష్, మధు, మనీ, కుంభం రమేష్, మంచికట్ల రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జనగణన - 2026 టెక్నికల్ అసిస్టెంట్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టులకు అర్హుల ఎంపిక

- **అత్యంత పారదర్శకంగా ప్రక్రియ : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 21 (ప్రజాజ్యోతి ) :** కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనగణన – 2026 కోసం జిల్లాలో కాంట్రాక్టు ప్రాతిపదికన (16) టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు, (1) మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుకు గత వారం రోజుల క్రితం జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులకు గాను మొత్తం (243) మంది దరఖాస్తు చేసుకోగా, అందులో భాగంగ మెరిట్ ఆధారంగా తీసుకొని (84) మంది అభ్యర్థులకు శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్ లో నైపుణ్య పరీక్ష నిర్వహించామని తెలిపారు. ఈ నైపుణ్య పరీక్షలో ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన వారిని పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని స్పష్టం చేశారు. అదే విధంగా మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుకు గాను మొత్తం 52 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో భాగంగా 1:6 రేషియోలో మెరిట్ ఆధారంగా తీసుకొని (6) మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, అలాగే వారి ఇంటర్, పదవ తరగతి మార్కులను పరిశీలించి, పారదర్శకంగా ఒకరిని ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి ఇంచార్జి రవికాంత్, సీపీఓ చిన కోట్యా నాయక్, సూపరింటెండెంట్ ఫణి కుమార్ పాల్గొన్నారు.